# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 65 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 27 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

### ఔరంగాబాద్ రైల్వేస్టేషన్
## ఇక ఛత్రపతి శంభాజీ నగర్ స్టేషన్

ముంబై, న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): మహారాష్ట్ర ప్రభుత్వం ఔరంగాబాద్ రైల్వే స్టేషన్ పేరును ఛత్రపతి శంభాజీనగర్ రైల్వేస్టేషన్‌గా మార్చింది. అదే విధంగా ఇస్లాంపూర్ పేరును ఈశ్వర్‌పూర్‌గా మారుస్తూ ఆదేశాలు జారీచేసింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడి గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఔరంగాబాద్ నగరం, రైల్వేస్టేషన్‌కు గతంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఔరంగాబాద్ రైల్వేస్టేషన్‌ను 1900లో నిర్మించారు. ఏడవ నిజాం మీర్‌ఉస్మాన్ అలీఖాన్ దీనిని ప్రారంభించారు.

# జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి

### కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి
### మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సారి సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని వెల్లడించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో "జల్, జంగల్, జమీన్ హమారా" నమస్తే ఉదయం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో "జల్, జంగల్, జమీన్ హమారా" నమస్తే ఉదయం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్‌కు మోదీ ఈ సందర్భంగా నివాళులర్పించారు. భీమ్ ధైర్యం, త్యాగం గురించి ప్రస్తావించిన మోదీ... ఆయన లక్షలాది మంది హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. అలాగే, కొమరం భీమ్ కథ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని కూడా ప్రధాని మోదీ చెప్పారు. "ఇప్పుడు నేను మిమ్మల్ని గతస్మృతిలోకి తీసుకెళ్తాను. 20వ శతాబ్దం ప్రారంభంలో ఊహించుకోండి! ఆ సమయంలో స్వేచ్ఛకు ఎక్కడా అవకాశం లేదు. బ్రిటిష్ వారు భారతదేశం అంతటా దోపిడీ చేస్తూ... అన్ని హద్దులను దాటేశారు. ఆ కాలంలో హైదరాబాద్‌లో దేశభక్తిగల ప్రజలపై అణచివేత మరింత భయంకరమైనదిగా ఉండేది. వారు క్రూరమైన, కనికరం లేని నిజాం

..మిగతా 2లో



## సీఎం రేవంత్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. అక్టోబర్ 28వ తేదీనగ బహిరంగ సభతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారాన్ని రోడ్ షోతో ఆరంభించ నున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఆదివారం (అక్టోబర్ 26వ తేదీ) వెల్లడించారు. నాలుగు రోడ్ షోలు, ఒక బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొంటారని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ నెల 28వ తేదీన సీఎం రేవంత్ బహిరంగ సభకు ప్లాన్ చేసిన కాంగ్రెస్.. ఈ సభను పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆపై అక్టోబర్ 30, 31, నవంబర్ 4,5 తేదీలలో సీఎం రోడ్ షో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పలువురు సినీ ప్రముఖులు కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన నున్నారు.

## జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే

### మంచి మెజారిటీతో గెలుస్తాం
### టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నికలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో విజయం

..మిగతా 2లో

## దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు

### యూజీసీ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): కోట్లా ముబారక్‌పుర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ సంస్థ విషయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తాజాగా మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. అనుమతులు లేని డిగ్రీ కోర్సులను నిర్వహిస్తోందని పేర్కొంది. ఆ సంస్థ జారీ చేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని తెలిపింది. అసలు ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి ఏ చట్టం కింద ప్రారంభించలేదని యూజీసీ స్పష్టం చేసింది. యూజీసీ డేటా ప్రకారం దేశంలో 22 గుర్తింపులేని యూనివర్సిటీ లను నిర్వహిస్తున్నారని తేలింది. వీటిల్లో 9 దేశ రాజధాని దిల్లీలో ఉన్నాయి. ఐదు ఉత్తర్ ప్రదేశ్‌లో ఉండగా.. మిగిలినవి కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో నిర్వహిస్తున్నట్లు యూజీసీ గణాంకాలు చెబుతున్నాయి. దిల్లీలోని విద్యార్థులను బ్రోకర్ నెట్‌వర్క్‌లతో మాయచేసి.. ఈ విశ్వవిద్యాలయాలు ఆకర్షిస్తున్నాయి. తమ

..మిగతా 2లో




## ఇంట్లో ఈగల మోతా... బయట పల్లకిల మోతా!

### కాంగ్రెస్‌పై హరీశ్‌రావు సెటైర్లు




హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు ఉధృతంగా కొనసాగుతున్నాయంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. "ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా కాంగ్రెస్ పరిస్థితి," అని ఆయన ఎద్దేవా చేశారు. పంపకాల విషయంలో తేడాలు రావడంతో మంత్రులు, ముఖ్యమంత్రి ఒకరినొకరు తన్నుకుంటున్నారని వ్యాఖ్యానిం చారు. "మొన్న కొండా సురేఖ కుమారుడు, నిన్న జూపల్లి కృష్ణారావు ఎలా మాట్లాడారో చూశారు కదా క్యాబినెట్‌లోనే మంత్రులు, ముఖ్యమంత్రి బట్టలూడదీసుకొని తిట్టుకున్నారట," అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రజల గురించి కాంగ్రెస్‌కు పట్టడం లేదని, పదవుల కోసం, వాటాల కోసం

..మిగతా 2లో

### బస్సు ప్రమాద కుటుంబ సభ్యులకు
## మృతదేహాల అప్పగింత

### కర్నూలు బస్సు దుర్ఘటనలో 19 మంది మృతి
### డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించిన అధికారులు
### ప్రమాదం తర్వాత పారిపోయిన పిలియన్ రైడర్ అరెస్ట్



కర్నూలు, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం): కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంలో మృతి చెందిన 19 మందిలో 18 మంది మృతదేహాలను డీఎన్ఏ పరీక్షల అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత రెండు రోజులుగా కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ ఆదివారం పూర్తి కావడంతో అధికారులు మృతదేహాలను కుటుంబాలకు అందజేశారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు మరణ ధృవీకరణ పత్రాలు కూడా జారీ చేశారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు

..మిగతా 2లో

## ఇంట్లో ఈగల మోతా...

# బయట పల్లకిల మోతా!

మొదటి పేజీ తరువాయి...

మాత్రమే ఆ పార్టీ నేతలు పోరాడుతున్నారని అన్నారు. ప్రజలకు మళ్లీ మేలు జరగాలంటే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వడ్డెర సంఘం సమావేశానికి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వడ్డెర సమాజం అభివృద్ధి చెందాలని మేము కోరుకుంటున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ సమాజానికి అనేక రకాలుగా సహాయం చేసింది. సిద్దిపేటలో వడ్డెరల కోసం ట్రాక్టర్లు అందించాం," అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తమపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తోందని వడ్డెర సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. "కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాదులో బిల్డింగులు నిర్మించే పనుల్లో వడ్డెరలకు పని దొరికేది, చేతినిండా ఆదాయం ఉండేది," అని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాదులో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు



నిర్మించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. అయితే, "రేవంత్ రెడ్డి ఆ ఇళ్లను కూలగొట్టించాడు," అని విమర్శించారు.

పేదల ఇళ్లు కూల్చకుండా ఉండాలంటే, హైదరాబాదు అభివృద్ధి ఆగిపోకుండా ఉండాలంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. "రేవంత్ రెడ్డి ప్రజల ఇళ్లు కూల్చినా, ప్రజలే తనకు ఓటు వేశారంటూ విర్రవీగుతున్నాడు," అని అన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీతో గ్యారంటీ కార్డు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు వాగ్దానాలు నెరవేర్చలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. "రెండు వేల పెన్షన్‌ను నాలుగు వేల చేస్తామన్న మాట నిలబెట్టారా? కేసీఆర్ కాలంలో రూ. 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2000కి పెంచాం. కానీ ఇప్పుడు వృద్ధులకూ రూ. 4000 ఇవ్వలేదు, మహిళలకు రూ. 2500 కూడా ఇవ్వలేదు," అని ఆయన ప్రశ్నించారు. "జూబ్లీహిల్స్‌లో ఓటుతో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. డబ్బు మూటలతో, గుండాలతో అధికారాన్ని నిలబెట్టుకోవాలనుకుంటున్న రేవంత్ రెడ్డిని ఓటుతో శిక్షించాలి," అని పిలుపునిచ్చారు.



కామ్రేడ్స్ మహబూబ్ పాషా, నరహరి ల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటిస్తున్న సిపిఎం నాయకులు

## కామ్రేడ్స్ మహబూబ్ పాషా, నరహరిల ఆశయాలు సాధిస్తాం: రుద్ర కుమార్

రాజేంద్రనగర్, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం) కామ్రేడ్స్ మహబూబ్ పాషా, నరహరి ల ఆశయాలను సాధిస్తామని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ మండలం చౌరస్తాలో లో కామ్రేడ్స్ మహబూబ్ పాషా, నరహరి ల 36 వ వర్ధంతి కార్యక్రమానికి సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్ర కుమార్ మాట్లాడుతూ... పేదలు కార్మికులు.కోసం నిరంతరం బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతామన్నారు. భూ పోరాటాలు ,కార్మికుల చట్టాల అమలు పెట్టుబడిదారుల అవలంబిస్తున్న విధానాలపై నిరంతరం అధ్యయం చేస్తూ పోరాటం చేసిన మహనీయులని పనిచేసే నాయకులను అంతమొందిస్తే ఎర్ర జెండా ఉండదని భావించి కాంగ్రెస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు హత్య చేశారన్నారు. ఎంత మందిని చంపిన ఎర్రజెండా పోదని, పేదరికం ఉన్నన్ని రోజులు,ప్రజలు కష్టాలు, కన్నీళ్లు ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఉంటుందని తెలిపారు.రోజురోజుకు ప్రపంచంలో ఎర్రజండా, వామపక్ష దేశాలు పెరుగుతున్నాయని తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న అనేక బస్తీర్లలో మండల పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ ఇష్టం వచ్చినట్టుగా ఎవరికి వారు పార్టీలని తేడా లేకుండా ఏదేచ్ఛగా ప్రభుత్వ భూమిని మాయం చేస్తున్నారు పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వమని అంటే గజం జాగా లేదని చెబుతున్నటువంటి ప్రభుత్వాధికారులను ప్రజాప్రతినిధుల పైన సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తున్న సందర్భంలో కేసులు బెదిరింపులకు గురిచేసిన ఏమాత్రం భయపడకుండా పేదల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని గ్రామంలో కూడా పైరవీలు, సెటిల్మెంట్, పంచాయతీ దందాలు పెరిగాయాని, నీతి నిజాయితీ లేకుండా పోయిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు పిసికే భాస్కర్, సుక్క మోహన్ కాలే రాజు,పార్టీ సభ్యులు సతీష్, రమేష్,ప్రవీణ్ ,సచిన్ ,దత్తు, అంజన్న ,శ్రీకాంత్,శశికాంత్, జహంగీర్, ఇమ్రాన్, శివ,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో దీపక్ రెడ్డి గెలుపు కోసం బిజెపి నాయకుల ప్రచారం

జూబ్లీహిల్స్, అక్టోబర్ 26(నమస్తే ఉదయం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి



రహమత్ నగర్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రహమత్ నగర్ లో బూత్ నంబర్ 101 కి కోఆర్డినేటర్ గాపనిచేశారు..బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి పెద్ద మెజారిటీ తో గెలిపించాలని ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు..ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఎస్.విఠల్,కాశీ ముదిరాజ్,శివ కుమార్, నాని , నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో

# గెలుపు మాదే

మొదటి పేజీ తరువాయి...

సాధిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలుపు సొంతం చేసుకుంటామన్నారు. ' జూబ్లిహిల్స్‌లో 46 వేల ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రాష్ట్రంలో పరిస్థితులు అన్నింటిని హైకమాండ్ అన్ని గమనిస్తుంది. అందరం హైకమాండ్ రాడార్ లో ఉన్నాం. మంత్రుల పంచాయతీ ముగిసిన అధ్యాయం. ఎవరైనా, ఎక్కడైనా కులాల గురించి, మతాల గురించి మాట్లాడటం ఆక్షేపణీయం. గోడలకు చెవులు ఉండే సమయం. జాగ్రత్తగా మాట్లాడాలి. కొంతమంది ఎమ్మెల్యేలకు డిసిసి బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు డిసిసి బాధ్యతలు తీసుకోవడం మంచిది. ఎమ్మెల్యేలకు డిసిసి పదవులు డబుల్ పోస్టులుగా చూడం. కుటుంబాలు అంటే అప్పటికే పార్టీలో ఉండి, సర్వీస్ చేస్తుంటే అడ్డంకి ఉండదు. ఉన్నపళంగా తెరపైకి వచ్చి పోస్టులు అడిగితే ఇవ్వరు. నేను పార్టీలో ఉన్నా.. నాకొడుకు ఇప్పటిప్పుడు వచ్చి పోస్ట్ అడిగితే ఇవ్వరు. రెండు పదవులు ఉండొద్దు అనే నిబంధన ఉంది. ఒక పదవికి సెలెక్ట్ అయితే, ఇంకో పదవికి రాజీనామా చేస్తారు. కేంద్రం నుంచి సరైన విధంగా రాష్ట్రానికి సహకారం లేదు. రాజకీయాలు ఎన్నికల వరకే, అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చెయ్యాలి. మెట్రో ఫేస్ టూకు కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా?,' అని ప్రశ్నించారు.

## జీఎస్టీ మార్పులు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపాయి

మొదటి పేజీ తరువాయి...

దురాగతాలను కూడా భరించవలసి వచ్చింది. అప్పుడు పేదలు, అణగారిన, గిరిజన వర్గాలపై జరిగిన దారుణాలకు అవధులు లేవు. వారి భూములను లాక్కున్నారు... భారీ పన్నులు కూడా విధించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినవారి చేతులు కూడా నరికివేయబడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

అప్పుడు యువకుడిగా ఉన్న కొమురం భీమ్... ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "అటువంటి క్లిష్ట సమయాల్ల, సుమారు 20 సంవత్సరాల వయస్సు గల యువకుడు ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాడు. ఈ రోజు నేను ఆ యువకుడి గురించి ఒక ప్రత్యేక కారణం కోసం చర్చిస్తున్నాను. అతని పేరును వెల్లడించే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను

నిజాంకు వ్యతిరేకంగా ఒక మాట మాట్లాడటం కూడా నేరం అయిన ఆ కాలంలో ఆ యువకుడు సిద్ధిఖీ అనే నిజాం అధికారిని బహిరంగంగా సవాలు చేశారు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్ధిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్ధిఖీని ఆ యువకుడు చంపారు. అనంతరం అరెస్టును కాకుండా విజయవంతంగా తప్పించుకోగలిగారు. నిజాం నిరంకుశ పోలీసుల నుంచి తప్పించుకుని... ఆ యువకుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అస్సాంకు చేరుకున్నారు.

నేను చెబుతున్న ఆ గొప్ప వ్యక్తి కొమరం భీమ్. ఆయన జయంతి అక్టోబర్ 22న జరిగింది. కొమరం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. ఆయన కేవలం 40 సంవత్సరాలు మాత్రమే జీవించారు, కానీ ఆయన జీవితకాలంలో లెక్కలేనన్ని మంది ప్రజల హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో ఆయన కొత్త బలాన్ని నింపారు. ఆయన వ్యూహాత్మక నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు. నిజాం పాలనకు ఆయన పెద్ద సవాలుగా మారారు. 1940లో నిజాం మనుషుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. ఆయన గురించి వీలైనంత ఎక్కువ నేర్చుకోవడానికి యువత ప్రయత్నించాలని నేను కోరుతున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి ఎంతో గర్వకారణం

### దేశ ప్రజలకు ప్రధాని మోదీ సందేశం

### ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఘనంగా జరుపుకోవాలి

రాజేంద్రనగర్, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం) ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమము థీమ్ విస్తా అపార్ట్మెంట్ లో బూత్ నెంబర్ 243 హైదర్ గూడ లో ఆర్. ఎస్. ఎస్. సీనియర్ నాయకులు పెంటల సుధాకర్ రెడ్డి స్వామి ఇంట్లో కుటుంబ సభ్యులు , అపార్ట్మెంట్ వాసులతో కలిసి వీక్షించారు. ప్రధానమంత్రి మోడీ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ప్రస్తుతం ప్రజలందరూ పండుగలు జరుపుకోవడంలో ఉల్లాసంగా ఉన్నారు. ఇటీవల దీపావళి పండుగ , చట్ పండుగ జరుపుకున్నామన్నారు ప్రధాని.ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచిందన్నారు. ఆ ప్రాంతాలలో కూడా దేశ



హైదర్ గూడ లో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

ప్రజలు దీపావళి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలు చాలా సంతోషంగా దీపావళి పండుగ జరుపుకున్నారు. దేశ ప్రజలకు స్వదేశీ వస్తువులు కొనడంలో కూడ చాలా ముందుకు వస్తున్నారు. మనము ప్రస్తుతము బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం 150 వ వసంతాలను కూడ జరుపుకుంటున్నాం. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమాన్ని ఈనెల 31వ తేదీన ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నిరంకుశ పాలన మెడలు వంచి



ఉప్పర్ పల్లి మారుతి ఎంక్లేవ్ కాలనీలో ఆమె స్వగృహంలో మన్ కీ కార్యక్రమం వీక్షిస్తున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి

తెలంగాణకు స్వతంత్రాన్ని అందించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు.కొమరం భీమ్ , నిజాం రజాకర్ల తో పోరాడిన ఉద్యమాల పై గుర్తు చేశారు. భవిష్యత్తు తరాల కోసం వందేమాతరం గీతంతో సంబంధించిన ఎన్నో కార్యక్రమాలుజరుపుకోవాల న్నారు. మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన వారిలోరంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాధ విజయ్ కుమార్, కొలన్ వరదరాజు రెడ్డి స్వామి, అత్తాపూర్ డివిజన్ బిజెపి సెక్రెటరీ మ్యాడం రాము, బబితా, రిషిత్ రెడ్డి , కార్యకర్తలు ఉన్నారు.





## జంతు దత్తతలో బ్లూ యోండర్ మార్క్

### - రూ.14.5 లక్షలు చెల్లించి సింహాలు, పెద్దపులులు, చిరుత, సింహపు తోక కోతి తదితర వన్యప్రాణుల దత్తత స్వీకరించిన ఏఐ సంస్థ.

హైదరాబాద్ (బహదూర్ పుర) (నమస్తే ఉదయం) నగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని జంతువులను దత్తత స్వీకరించి వన్యప్రాణుల సంరక్షణ పట్ల తనకున్న కర్తవ్యాన్ని చాటింది బ్లూ యోండర్ సంస్థ. వన్యప్రాణుల చేయుతనివ్వడం సామాజిక బాధ్యత అని చాటింది. ఏఐ కంపనీ బ్లూ యోండర్ సంస్థ సి.ఎస్.ఆర్ లో భాగంగా వన్యప్రాణుల సంరక్షణ వైపు అర్ధవంతమైన అడుగు వేసిందని చెప్పవచ్చు. శనివారం యునైటెడ్ వే హైదరాబాద్ సహకారంతో సదరు కంపెనీ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఒక జత ఆసియాటిక్ సింహాలు, ఒక జత రాయల్ బెంగాల్ జాతికి చెందిన పెద్దపులు, ఒక చిరుతపులి, ఒక లయన్-టెయిల్డ్ మకాక్ తో పాటు మరికొన్ని జంతువులను దత్తత తీసుకుంది. అందుకు సంబంధించి ఆయా వన్యప్రాణుల ఆలన, పాలనకు ఏడాది కాలానికి అయ్యే ఖర్చు 14 లక్షల 50 వేల రూపాయాలను చెక్కును రూపంలో డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్ సమక్ష్యంలో క్యూరేటర్ జె. వసంతకు అందజేశారు. అనంతరం బ్లూ యోండర్, యునైటెడ్ వే సంయుక్త బృందం జూను సందర్శించి, దత్తత తీసుకున్న అన్ని జంతువులను తిలకించారు. వన్యప్రాణుల నివాస, ప్రదర్శనల ఆవరణల్లో నిర్వాహణ అద్భుతంగా ఉ ందని, పరిశుభ్రత ప్రమాణాలు మరియు జంతువులకు అందించే ఆహార నాణ్యతను వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ సునీల్ ఎస్. హిరేమత్, క్యూరేటర్ జె. వసంత బ్లూ యోండర్‌కు సంస్థ జంతుదత్తత పథకంలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జూ జంతువుల దత్తత కార్యక్రమం జీవవైవిధ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుందని వారు గుర్తు చేశారు. బ్లూ యోండర్, యునైటెడ్ వే యానిమల్ అడాప్షన్ చేసుకోవడం ఇతర కార్పొరేట్ , సాంకేతిక సంస్థలకు ప్రేరణ కల్పించాలని కాంక్షిస్తున్నట్లు వారు అభిప్రాయపడ్డారు.

## దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు

మొదటి పేజీ తరువాయి...

సంస్థలకు పేర్లు పెట్టే సమయంలో 'నేషనల్', టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలు వాడుతున్నారు. ఇక యూపీలో విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీ వంటి పదాలను వినియోగిస్తున్నారు. విద్యార్థులు ఏదైనా సంస్థలో చేరే సమయంలో దాని పేరు సెక్షన్ 2(ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఇక ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్ఎంసీ వంటి కౌన్సిల్స్ నుంచి ఆయా సంస్థల్లో ఏ కోర్సుల నిర్వహణకు అనుమతులు లభించాయో సరిచూసుకోవాలి.

## బస్సు ప్రమాద కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత

మొదటి పేజీ తరువాయి...

అధికారులు ప్రత్యేక అంబులెన్సులను ఏర్పాటు చేశారు. మృతులలో ఆరుగురు ఆంధ్రప్రదేశ్, ఆరుగురు తెలంగాణకు చెందిన వారు కాగా.. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన చెరో ఇద్దరు, ఒడిశా, బీహార్‌కు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. మరో మృతదేహాన్ని గుర్తించాల్సి ఉండటంతో దానిని జీజీహెచ్‌లోనే భద్ర పరిచారు. ఇంతలో, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన తండ్రి ఈ ప్రమాదంలో మరణించి ఉండవచ్చని పోలీసులను ఆశ్రయించడంతో, డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తింపు ప్రక్రియ పూర్తి చేస్తామని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

### ప్రమాదం జరిగిందిలా...

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ఈ ప్రైవేట్ బస్సులో ఇద్దరు డ్రైవర్లతో సహా మొత్తం 46 మంది ప్రయాణిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున 3 నుంచి 3:15 గంటల మధ్య కర్నూలు శివార్లలోని చిన్నటేకూరు వద్ద ఈ దుర్ఘటన జరిగింది. రోడ్డు డివైడర్‌ను ఢీకొని కిందపడి ఉన్న ఓ మోటార్ సైకిల్‌ను బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టింది. సుమారు 200 మీటర్ల దూరం బైక్‌ను ఈడ్చుకెళ్లడం వల్ల నిప్పురవ్వలు చెలరేగి, బైక్ నుంచి లీకైన ఇంధనం కారణంగా బస్సుకు భారీగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా 19 మంది సజీవ దహనం కాగా, ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది అద్దాలు పగలగొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు.

### దర్యాప్తులో కీలక విషయాలు

పోలీసుల దర్యాప్తులో ఈ ఘటనకు కారణమైన పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. బి. శివశంకర్ (22) అనే యువకుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అలియాస్ నాని స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాదం తర్వాత, రోడ్డు మధ్యలో పడి ఉన్న బైక్‌ను పక్కకు తీసేలోపే వేగంగా వచ్చిన బస్సు దానిని ఢీకొట్టింది. బస్సుకు మంటలు అంటుకోవడం చూసి భయంతో నాని అక్కడి నుంచి పారిపోయాడు. ప్రమాదానికి ముందు పెట్రోల్ పంపు వద్ద రికార్డయిన సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు ఎర్రిస్వామిని గుర్తించి, అతని స్వగ్రామం తుగ్గలిలో అదుపులోకి తీసుకున్నారు.

ఈ ఘటనపై ఓ ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య, వి కావేరి ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్‌లపై సంబంధిత సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ పాగుంట వెంకన్న సన్నిధిలో ఎంపీడికే అరుణ



## పాగుంట వెంకన్న స్వామి సేవలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురంలో గల పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ డికే అరుణతో పాటు బీజేపీ నాయకులు ఆదివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ ఈఓ పురేందర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మీర్జా పురం రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ అయ్యా,బిజెవైయం జిల్లా అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు దరూరు కిష్టాన్న,మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిమ్మారెడ్డి శ్రీపాద రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణం రాజు, చిత్తారి కిరణ్, ఎర్ర భీమ్ రెడ్డి, మైలగడ్డ రాములు , సూర్యకాంత్ రెడ్డి, బాబు రెడ్డి, దేవేందర్ రెడ్డి , అశోక్, కృష్ణ కాంత్ గోవిందు, నర్సిరెడ్డి, ఉమిత్యాల కర్రెప్ప, రంగాపురం కృష్ణ, వచ్చా నాయక్, నాగిరెడ్డి ముంగిలి విరేష్, అంపిరెడ్డి ఈరన్న, వెంకటాపురం గోవిందు, కొండయ్య, దాసరి వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తాం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 26 ( నమస్తే ఉదయం): ఘట్కేసర్‌లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి ఆదివారం 237వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మచ్చ నరసింహ (ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చ నరసింహ మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో చదివిన మేధావి అని అభివర్ణించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 18 డిగ్రీలు ఉన్నాయి, అంతటి మహోన్నతమైన వ్యక్తి మనకి దార్శనికుడిగా యువత ఎంచుకోవాలని చెప్పారు. ఆయన రచనలు చదివి జ్ఞానవంతులు కావాలని అంబేద్కర్ వాదులకు పిలుపునిచ్చారు. ఆయన జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని సూచించారు. ఆయన అడుగుజాడల్లో నడిచి


ఘట్కేసర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మచ్చ నర్సింహా

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. అంబేద్కర్ చెప్పిన విధంగ బోధించి సమికరించు పోరాడు అనే సూత్రం అధరంగా ఇకమత్యంతో ఉండి మన ఓటు మనకే వేసుకొని మన రాజ్యం ఏర్పర్చుకునే విధంగా అందరు కృషి చేయాలని తెలిపారు. అందరూ కూడా అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి వెల్లడించారు. మహనీయుల జీవిత చరిత్రలను యువకులు అందరు తెలుసుకొని వాలా ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నంగేలి కేరళకు చెందిన ధైర్యవంతురాలు, ఆమె 19వ శతాబ్ద ప్రారంభంలో బ్రెస్ట్ ట్యాక్స్ అనే కులవివక్ష పన్నును వ్యతిరేకిస్తూ తన స్వంత వక్షోజాలను కత్తిరించి సమర్పించుకుందని గుర్తు చేశారు. అసమానతలకు వ్యతిరేకంగా శాశ్వతమైన ప్రతిఘటనకు ప్రతీకగా నిలిచిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో కె నర్సింగరావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ) కె సత్యం, చల్లాపురం నారాయణ, ఇ వేణు గోపాల్, గంగారాం అంజయ్య, ఇ జగదీష్, బి గణేష్ గౌడ్, సి ఆనంద్, సి నిఖిల్, ఇ విష్ణు, జె అఖిల్, సి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి ముగ్గురికి చోటు

**రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాపర్తి రాజు**

**రాష్ట్ర కమిటీ సభ్యులుగా బస్వ రామచంద్రం, నారోజు రామచంద్రం**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 5వ మహాసభలు మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో ఈనెల 24 25 తేదీలలో జరిగాయి, ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు,ఆ రాష్ట్ర కమిటీ లో జనగామ జిల్లా నుండి ముగ్గురికి చోటు కల్పించారు. రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా రాపర్తి రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులుగా బస్వ రామచంద్రం, నారోజు రామచంద్రం, లు ఎన్నికైనారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 52,000 మంది గ్రామపంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి తమ సమస్యలు పరిష్కారం నోచుకోకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, నెలకు 26 వేల వేతనాల పెంపు ఉద్యోగ భద్రత ప్రధాన సమస్యలను మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. జనగామ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల కు అండగా ఉండి వారి హక్కుల కోసం ఉద్యమిస్తామని తెలిపారు.


జీపీ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



## ప్రజా సమస్యలపై పోరాడుదాం

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్**

**ధరూర్ మండల కేంద్రంలో కోర్ కమిటీ సమావేశం**

గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్) అక్టోబర్ 26(నమస్తే ఉదయం) నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు అన్నారు. ఆదివారం ధరూరు మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో కోర్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్ కమిటీ సభ్యులకు వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు,మునెప్ప, మల్దకల్, మండల కార్యదర్శి రాము, మండల నాయకులు జమ్మన్న,శాంతి రాజ్,జగదీష్,రామక్రిష్ణ,వీరేష్, స్వామి,గోవిందు, గుడిసె శివన్న,మహానంది, వెంకటేష్,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## పాగుంట వెంకన్నను సన్నిధిలో సీనియర్ జర్నలిస్టులు

కేటీ దొడ్డి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు లోకేష్ ఆచారి, చుక్క సుదర్శన్ రెడ్డి ఆదివారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంటా ఆలయ సిబ్బంది శీను తదితరులు ఉన్నారు.





## బస్సు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులకు ఎక్స్గేషియా అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం)ఈనెల 24న కర్నూలు జిల్లా లో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గేషియా ప్రకటించడంతో మృతిచెందిన చందన మంగ, సంధ్యారాణి(హైదరాబాద్), మేఘనాథ్(కోదాడ), అనూష(నల్గొండ), బొంత ఆదిశేషగిరిరావు(హైదర్గూడా), కెనుగ దీపక్ (రాయగడ్) కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు ఆదివారం ఆర్డిఓ అలివేలు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి లో రూ. 5 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డిపిఓ నాగేంద్రం, ఎర్రవల్లి తహసిల్దార్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సంగాల చెరువులో చేపలు వదులుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



## మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(నమస్తే ఉదయం)మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం గద్వాల పట్టణ పరిధిలోని సంగాల చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు వందశాతం రాయితీతో చేప పిల్లలను అందిస్తుందని అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. సంగాల చెరువులో రిజర్వాయర్ 2లక్ష చేప పిల్లలను చెరువు వదలడం జరిగిందన్నారు.మత్స్యకారులు రంగంపై ఆధారపడి జీవితానికి కుటుంబాలకు ఎంతో ఆనందంగా ఉన్నాయని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి,మత్స్యకారుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు గద్వాల మత్స్యకారుల తరపున గద్వాల ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మత్స్యశాఖ జిల్లా అధికారిని షకీలా భాను, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప , మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఆలయం కమిటీ చైర్మన్ బోయవెంకటరాములు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు శ్రీను ముదిరాజ్, పూడూరు కృష్ణ , నరహరి గౌడ్, శ్రీమన్నారాయణ, నాయకులు రిజ్వాన్, నాగులు యాదవ్, సుదర్శన్, యుగంధర్ గౌడ్, ధర్మ నాయుడు, మోబిన్, సంగాల నర్సింహులు, రామాంజనేయులు నాగేంద్ర , దౌలన్న లక్ష్మన్న, గాంధీ, గువ్వల గోపాల్ , రాజు మౌలిల్ ,మత్స్యకారుల జిల్లా అధికారి, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు వెంకట్ రాములు, నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న నాయకులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

కొత్తకోట, అక్టోబర్26 (నమస్తే ఉదయం) వనపర్తి పట్టణ కేంద్రంలో సంఘం ఫంక్షన్ హాల్ లో మమ్మలపల్లి గ్రామానికి చెందిన బోయలోకన్న మనవరాలు, కొత్తకోట పట్టణంలో ఆనంద్ కన్వెన్షన్ హాల్ లో జరిగినరామకృష్ణాపురం గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మీ విజయ్ కుమారుడు శివశంకర్‌ల వివాహానికి కొత్తకోట మండలం నాయకులు హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పెద్దలు మూలమల్ల సత్యనారాయణ రెడ్డి, భీమ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చక్రవర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి ,తదితరులు ఉన్నారు .


వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఏఎంసి చైర్మన్

## జిల్లెల రాజశేఖర్ యాదవ్ దంపతులను ఆశీర్వదించిన బనుక శివరాజ్ యాదవ్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం): జనగామ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లెల రాజశేఖర్ యాదవ్ వివాహ మహోత్సవం రాజాపేటలో ఆదివారం జరిగింది. ఈ వేడుకకు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు తాంద్ర ప్రవీణ్, బనుక ప్రభాకర్, కోడకండ్ల నరేష్, దండెబోయిన కుమార్, రఘు గౌడ్, దడిగే రవి కుమార్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, దూడల నాగరాజ్, మేడుదుల రాజు, ఎస్కె పాషా, గోపగొని అరవింద్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మ కుంటలో పుస్తక పఠనం చేస్తున్న కవులు

## "పుస్తకానికి మించిన స్నేహితుడు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరు"

**జనగామ బతుకమ్మ కుంట పార్క్ లోపుస్తక పఠనం**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం): మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట పార్కులో పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు, రచయితలు, పుస్తక ప్రేమికులు మాట్లాడుతూ "పుస్తకానికి మించిన స్నేహితుడు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరు" అని అన్నారు. జ్ఞాన సంపదకు పుట్టినిల్లుగా భాసిల్లుతున్న ఈ పుస్తకం ఎందుకో మనకు దూరం అవుతుందని అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే పుస్తకాలను పట్టుకున్న మన చేతుల్లోకి సెల్ ఫోన్ వచ్చి చొరబడిందో... అప్పటినుండి మనలో చదివే అలవాటు క్రమంగా దూరమవుతూ వస్తుందని,. మళ్ళీ మనకు పుస్తకాలను చదివే అలవాటు చేయడానికి మరో గ్రంథాలయ ఉద్యమం పేరిట ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయ కర్త మీసాల సుధాకర్, కవులు,రచయితలు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్,పానుగంటి రామమూర్తి, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, మారెపల్లి నరేంద్ర చారి, కూటి వంటి శ్రీనివాస్, రంగరాజు ప్రసాద్, శోభారాణి, ఇనుముల నర్సయ్య, కృష్ణమాచార్యులు, ఆర్.శ్రీనివాస్, వి.రామకృష్ణ, శేషుకుమార్, కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు



పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న యశస్వి రెడ్డి

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురాలి

**జూబ్లీహిల్స్‌లో పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనం**

**నవీన్ యాదవ్ విజయకోసం పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం): జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని బోరాబండ డివిజన్ లో ఆదివారం నిర్వహించిన పాలమూరు నివాసుల ఆత్మీయ సమ్మేళనం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోరుతూ, మంత్రి, జూపల్లి కృష్ణరావు తో కలిసి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే అన్నారు. యువ నాయకుడు, ప్రజలకు చేరువైన వ్యక్తి. అందువల్ల ప్రతి ఓటరు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పాలమూరు నివాసులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాలమూరు ప్రాంతానికి చెందిన ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని అదే ఉత్సాహాన్ని ఈ ఎన్నికల్లోనూ చూపించాలని. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో పాలమూరు వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం .

# నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు అందిస్తాం

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్) అక్టోబర్ 26(నమస్తే ఉదయం) నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ శుద్ధి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని గద్వాల నియోజకవర్గం శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ర్యాలంపాడు ఆర్అండ్ ఆర్ సెంటర్ లో మిషన్ భగీరథ అంతర్గత తాగునీటి పైపు లైన్ నిర్మాణాన్నికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రూ.30 లక్ష వ్యయంతో 900 లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులను ప్రారంభించినట్లు తెలిపారు ర్యాలంపాడు పునరావసకేంద్రంలో ఇంటి నిర్మాణంలో పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఆర్ %డ% ఆర్ సెంటర్ నందు నివసించే ప్రజల కోసం అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ప్రధానంగా తాగునీటి సౌకర్యం కొరకు మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణం చేసి లైవ్ పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్లు అందించడం జరుగుతుందన్నారు. అందువలన ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా ముందుగా ట్యాంక్ నిర్మాణం వాటర్ ట్యాంక్ నిర్మాణం పైప్లైన్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో అన్ని సదుపాయాలను కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆర్ %డ% ఆర్ సెంటర్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు, విజయ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, యుగంధర్ గౌడ్, నాగులు యాదవ్, సంగాల నర్సింహులు, నాగన్న, హనుమంతు రెడ్డి,పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కిస్మత్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం

బండ్లగూడ, అక్టోబర్ 26 (నమస్తే ఉదయం) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం ఉదయం ద్వారా ఫౌండేషన్, రైనా క్లినిక్, థైరో కేర్ డైగ్నోస్టిక్స్ సెంటర్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని చేవెళ్ల బిజెపి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి,కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజులు ప్రారంభించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన 320 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలను పొందారు. కంటి, దంత, చిన్నపిల్లల వైద్య బృందం తో పాటు జనరల్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ద్వారా ఫౌండేషన్ నిర్వాహకుడు పవన్ సాయి తో పాటు వైద్య బృందాన్ని అభినందించారు.



రహ్మత్ నగర్‌లో ప్రచారం చేస్తున్న సందీప్ ముదిరాజ్ తదితరులు

## జూబ్లీహిల్స్‌లో రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ నాయకుల ప్రచారం

బుద్వేల్, అక్టోబరు 26 (నమస్తే ఉదయం) : జూబ్లీహిల్స్ లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతు రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. రహ్మత్ నగర్ బూత్ నెంబర్ 101 కు ఇంచార్జిగా పసుపుల సందీప్ ముదిరాజ్ వ్యవహరిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ని గెలిపించి జూబ్లీ హిల్స్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రచారంలో బీజేపీ నాయకులు సులిగె విఠల్, కాశీ ముదిరాజ్, శివకుమార్. నాని తదితరులున్నారు.



అత్తాపూర్, కర్మాన్ ఘాట్, బాలాపూర్ నుంచి శబరిమల కు పాదయాత్రగా బయలుదేరిన 160 మంది అయ్యప్ప స్వాములు ఆదివారం కర్నూల్ సూర్య భగవానుని దేవాలయం కు చేరుకుని పూజలు చేశారు. పూజల అనంతరం శబరి మల కు తిరిగి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. - బుద్వేల్, నమస్తే ఉదయం



డాక్టర్ మహేందర్ కుమార్‌కు రైతు నేస్తం అవార్డును అందచేస్తున్న భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు

## వరి శాస్త్రవేత్త డాక్టర్ మహేందర్ కుమార్‌కు రైతు నేస్తం అవార్డు

రాజేంద్రనగర్, అక్టోబరు 26 (నమస్తే ఉదయం) : ప్రముఖ వరి శాస్త్రవేత్త, రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లోని అగ్రానమి డిపార్ట్మెంట్ హెడ్ గా పనిచేస్తున్న డాక్టర్ మహేందర్ కుమార్ కు రైతు నేస్తం అవార్డు లభించింది. పాల్మకుల ముచ్చింతల్ లో ఉన్న స్వర్ణభారతి ట్రస్టులో ఆదివారం అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. – రైతు నేస్తం నిర్వాహకులు వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా డాక్టర్ మహేందర్ కుమార్ అవార్డును అందుకున్నారు. డాక్టర్ మహేందర్ కుమార్ ఏ నేలలో వరి పంటలు బాగా పండుతాయి, నేల స్వభావం తదితర అంశాలలో మంచి పట్టుంది. వరి శాస్త్రవేత్తగా అపార అనుభవం ఉంది. ఆయన జాతీయ స్థాయిలో ఆయన పలు అవార్డులు అందుకున్నారు. రైతు నేస్తం ఆవార్డు ను అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు



చిన్న చింతకుంట, అక్టోబర్ 26(నమస్తే ఉదయం) శ్రీ కురుమూర్తి స్వామి వారి ఆభరణాలు ఊరేగింపు జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గవినోల్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపులో కొత్తకోట మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మూలమల్ల భీమ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైన బంధం

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం): జిల్లా లోని పాలకుర్తి నియోజకవర్గం లో గల తొర్రూరు పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ కుమారుడి వివాహ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివాహ వేడుకలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. వివాహం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైన బంధం. ఈ కొత్త బంధంతో ఇద్దరు వ్యక్తులు మాత్రమే కాదు, రెండు కుటుంబాలు కూడా ఒకటవుతాయని, వధూవరులు పరస్పర అర్థం, నమ్మకం, ప్రేమతో జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని సూచించారు. ఈ వివాహ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## దళిత నాయకుడు వనం ఈశ్వర్ గుండెపోటుతో మృతి



బుద్వేల్, అక్టోబరు 26 (నమస్తే ఉదయం) : హైదర్ గూడ కు చెందిన దళిత నాయకుడు వనం ఈశ్వర్ (59) ఆదివారం సాయంత్రం గుండె పోటు తో కేర్ ఆసుపత్రిలో మరణించారు. వారం రోజులుగా ఆయన అనారోగ్యంతో ఉండగా, స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స జరిపించారు. శనివారం కేర్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న వనం ఈశ్వర్ కు ఆదివారం గుం డెపోటు రావడంతో ఆయన సాయంత్రం మరణించారు. ఈశ్వర్ కు భార్య, ముగ్గురు కుమార్తె లున్నారు. వనం ఈశ్వర్ మరణవార్త గురించి తెలుసుకున్న హైదర్ గూడ కు చెందిన పలువురు సంతాపం ప్రకటించారు. సోమవారం హైదర్ గూడ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



గగన్ పహాడ్ వద్ద ప్రైవేటు బస్సుల తనిఖీలు



ఏఐటీయూసీ హమాలీ సంఘం నూతన కమిటీ సభ్యులు

## 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క కార్మికునికి 5వేల పెన్షన్ ఇవ్వాలి

### సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య

### కడవెండి గ్రామ ఏఐటీయూసీ అనుబంధ హమాలి కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామం లో ఆదివారం ఏఐటీయూసీ అనుబంధ హమాలి కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షుడిగా బాషిపాక పరశురాములు వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య పాలొగొన్నారు. ఈ సందర్భంగా జీడీ ఎల్లయ్య మాట్లాడుతూ అసంఘటిత కార్మిక రంగలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు కు 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క కార్మికునికి ఐదువేల పెన్షన్ ఇవ్వాలని, అలాగే భవన నిర్మాణ రంగంలో లేబర్ కార్డు తంబు సిస్టం ని ఎత్తివేయాలని, కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మైనాల అశోక్, ఉపాధ్యక్షులు చింత మహేష్, ప్రధాన కార్యదర్శి భాషిపాక నవీన్, సహాయ కార్యదర్శిగా ఎలుక పెల్లి ఐలయ్య, కోశాధికారిగా మైనాల సుధాకర్ తదితరులు ఎన్నికైన్నారు. ఈ సమావేశంలో భాషిపాక ఉప్పలయ్య, మాసంపెల్లి వానకొండయ్య, పైండ్ల సుధాకర్, జీడి నరసింహ, మేడబోయిన బిక్షపతి, సులుగూరి మహేష్, భాషిపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ పాషా, నరహరి చిత్ర పటాలకు నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

## పార్టీ కోసం పనిచేస్తు అమరులైన మహబూబ్ పాషా, నరహరిల సేవలు మరువలేనివి

బుద్వేల్, అక్టోబరు 26 (నమస్తే ఉదయం) : పార్టీ కోసం పనిచేస్తు ప్రాణాలర్పించిన కామ్రేడ్ మహబూబ్ ఫాష, నరహరి ల 36వ వర్ధంతిని ఆదివారం సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు జె రుద్రకుమార్ ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం జె. రుద్రకుమార్ మాట్లాడుతూ, పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసిన కామ్రేడ్ మహబూబ్ ఫాష, నరహరి లను పెట్టుబడి దారులు పొట్టన పెట్టుకున్నారని, వారు లేకపోయినా వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి సీపీఎం పార్టీ నాయకులు ముందుండి పనిచేస్తారన్నారు. పేదరికం. ప్రజల కష్టాలు ఉన్నన్ని రోజులు ఎర్ర జెండ ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసీకే భాస్కర్, సుక్క మోహన్, కాలే రాజు, సతీష్, రమేశ్, ప్రవీణ్, పబ్లిన్, దత్తు, అంజన్న, శ్రీకాంత్, శశికాంత్, జహంగీర్, ఇమ్రాన్, శివ తదితరులు పాల్గొన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న ఎం వీ ఐ సురేష్ కుమార్

## గగన్ పహాడ్ వద్ద ప్రైవేటు బస్సుల తనిఖీలు

బుద్వేల్, అక్టోబరు 26 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ గగన పహడ్ వద్ద ఆదివారం ఉదయం ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ లు చేశారు. బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయం ఎంవీఐ సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. నలభై బస్సుల వరకు తనిఖీలు చేశారు. వాటిలో నిభందనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నాలుగు బస్సులను గుర్తించి జరిమాన విధించారు. కొన్ని బస్సులలో కమర్షియల్ గూడ్స్ ను తీసుకువస్తున్నట్లు గుర్తించారు. ప్రతి రోజు ప్రైవేటు బస్సులను తనిఖీ చేస్తున్నామని బండ్లగూడ ఆర్టీఏ ఎంవీఐ సురేశ్ కుమార్ తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733